# దయ చూడుమయా తిరుమల నిలయా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

దయచూడుమయా తిరుమల నిలయా
భక్తుల మొర విని పాలించుమయా
దయ చూడుమయా తిరుమల నిలయా

యే తావు నుండయినా నీ కొండ చేరేము
ముడుపులు తెచ్చేమూ కన్న తండ్రీ నీకై
అజ్ఞానులము మా అపరాధములు కాచి
ఆదుకొనవేమయ్యా ఓ శ్రీనివాసా (దయ చూడుమయా)

యిల వైకుంఠము తిరుపతి కొండా
నిత్య కల్యాణములా నిలయము నీ కొండ
ఆ కొండ పై నీవు అలిమేలు మంగతో
ఆనందమున తేలి నను మరిచినావా (దయ చూడుమయా)

పిలిచిన పలికే దైవము నీవని

కలియుగమందున ఘనత గాంచితివి

చల్లని స్వామీ ఓ వేంకటేశా

మొర వినవేమయ్యా ఓ తిరుమలేశా

దయ చూడుమయా తిరుమల నిలయా

భక్తుల మొరవిని పాలించుమయా

దయ చూడుమయా తిరుమల నిలయా